జీవితం ప్రజాసేవకే అంకితం

- కోడూరు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు
- స్వార్థ రాజకీయాలకు ఏనాడూ తావివ్వలేదు
- ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులతో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ



రైల్వేకోడూరులో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితిపై మీ అభిప్రాయం?

కోడూరు నియోజకవర్గ ప్రజలు తెలివైనవారు. ఇక్కడి వారిలో రాజకీయ చైతన్యం ఎక్కువ. ప్రజలు సంక్షేమ పథకాలు అభివృద్ధి వైపు మొగ్గు చూపుతున్నారు. వారి అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపిస్తారని నమ్మకం ఉంది. వచ్చి వెళ్లేవారి మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

రైల్వేకోడూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని ఆయన చూసి పెరుగుతూ రాజకీయంలోకి రావాలని దృఢ నిశ్చయంతో ఆయనతోపాటు ఎమ్మెల్యేగా పనిచేసి అదే అడుగుజాడల్లో వైఎస్ జగన్‌తో నడుస్తూ ప్రభుత్వవిప్‌గా కోడూరు నియోజకవర్గానికి సంక్షేమాభివృద్ధిని అందించి ప్రజల మన్ననలను పొందుతుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తారని ఎంతో నమ్మకంతో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆయన 'సాక్షి' ఇంటర్వ్యూలో పంచుకున్న వివరాలు ఇలా..

• మీ రాజకీయ ప్రవేశం ఎలా జరిగింది?

రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె నా స్వస్థలం. లా చదివాక రాజకీయాల వైపు ఆసక్తి కలిగింది. కాలేజీ రోజుల నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే స్ఫూర్తి ఉండేది. ఆయన లాగా ప్రజాసేవ చేయాలనే తలంపుతో రాజకీయ రంగ ప్రవేశం చేశాను. యువతకు ప్రాధాన్యత ఇవ్వాలంటున్న తరుణంలో తనకు ఎమ్మెల్యే టికెట్ దక్కేలా వైఎస్ఆర్ చొరవ చూపారు. ఆయన మరణానంతరం ఆయన కుమారుడు, మా అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట రాజకీయ ప్రయాణం సాగుతూ వస్తోంది.

• రైల్వేకోడూరు ఓటర్లు ఎలాంటి వ్యక్తిని కోరుకుంటున్నారు?

రైల్వేకోడూరు నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో ప్రజలకు చేసిన సేవలు వారికి అందుబాటులో ఉన్న విషయాన్ని ప్రతి గ్రామంలో గమనిస్తున్నారని, శాంతి భావనలు, సేవ చేసే గుణం ఉన్నవారిని కచ్చితంగా ఎన్నుకోవాలనే విషయం వారికి తెలుసన్నారు. అలాంటి ఆలోచనలు కలిగి ప్రజలకు నమ్మకం కలిగిన వ్యక్తిని నేనే అని వారికి తెలుసు. విలువలతో కూడిన రాజకీయాలు చేసేవారికే ప్రజలు పట్టం కడతారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతి ఒక్కరికీ ఒక అన్నలా, తమ్ముడిలా సేవ చేశానే వ్యక్తిగత ప్రయోజనాలకు ఏనాడు అవకాశం ఇవ్వలేదు.

• కుల రాజకీయాలపై మీ అభిప్రాయం ఏంటి?

కుల, స్వార్థ రాజకీయాలకు తాను ఎప్పుడూ దూరంగా ఉంటాను. ఒక ప్రజాప్రతినిధిగా నేను అందరిని సొంత కుటుంబసభ్యుడిగా భావిస్తాను. మా పార్టీ సిద్ధాంతం కూడా అన్ని వర్గాలకు మంచి చేయడమే. అందరి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. గడిచిన ఐదేళ్లలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాం. వైఎస్సార్‌సీపీ అన్ని కులాలను చేరాదీయాలనే గొప్ప సంకల్పంతో చట్టసభల్లో అన్ని కులాల ప్రాతినిధ్యం ఉండాలనే భావనతో ముందుకు పోతోంది.

• మరలా అధికారం వస్తే నియోజకవర్గ అభివృద్ధికి మీ ప్రణాళిక ఏంటి?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అని రైల్వేకోడూరులో అత్యంత మెజార్టీతో తాను గెలవడం మీరు చూస్తారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు చేశాము. రైల్వే అండర్ బ్రిడ్జి, రెడ్డివారిపల్లె బ్రిడ్జి, చిట్వేలి డబుల్ రోడ్డు విస్తరణ, పెనగలూరు, చిట్వేలికి తాగునీరు, సాగునీరు సౌకర్యం ఇలా ఎన్నో వందల కోట్లు పెట్టి అభివృద్ధి పనులు చేసిన ఏకైక ప్రజా ప్రభుత్వం ఇదే. రాబోయే ఐదేళ్లలో ప్రజావసరాల తగ్గట్టుగా కోడూరును అభివృద్ధిని చేయడమే లక్ష్యం. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి చేస్తా.

• టీడీపీ నాయకులని జనసేనలో చేర్పించి పోటీ చేయించడంపై మీ అభిప్రాయం?

జగన్ ఎదుర్కొనే దమ్ములేక చంద్రబాబు బీజేపీ, జనసేనతో కూటమి కట్టారు. నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిని ప్రకటించారు. అది జరిగి పది రోజులు గడవకముందే టీడీపీ తన మనిషిని జనసేనలోకి పంపించి టికెట్ వచ్చేలా చేశారు. నీచ రాజకీయాలను నియోజకవర్గ ప్రజలు సహించరు. ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీలు పన్నుతున్న పన్నాగాలను అందరూ గమనిస్తున్నారు. స్వార్థ రాజకీయాలు చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారు. ప్రజాసేవ చేసేవారికే పట్టం కడతారు.

• చంద్రబాబు మేనిఫెస్టోపై మీ స్పందన?

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చంద్రబాబు మరోసారి ప్రజలను వంచించడానికి మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చాడు. అధికారం కోసం ఉచ్చనీచాలు చేయడం ఆయనకే చెల్లింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో తెలియకుండా ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. 2014లో అధికారం కోసం ఆరు వందలకు పైగా హామీలను గుప్పించి ప్రజలను మోసచేశారు. ఇప్పుడూ అదే చేయాలనే ఆలోచన ఆయనలో బలంగా కనబడుతోంది. ప్రజలు అవివేకులేం కారు, మాట మీద నిలబడేవారు ఎవరు.. మాట తప్పే వారు ఎవరో వారికి బాగా తెలుసు

• మీ ప్రచారం ఎలా సాగుతోంది.. ప్రజాదారణ ఎలా ఉంది?

ఐదేళ్ల మన ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పథకాలు అందించాం. ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ప్రభుత్వ పాలన నచ్చి చాలా మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. చంద్రబాబు సామాజికవర్గం వారు కూడా తమ వైపే మొగ్గు చూపుతున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులం ప్రజాశీస్సులతో అఖండమైన మెజార్టీతో గెలవడం ఖాయం.

• రైల్వేకోడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు, మీ విజయ అవకాశాలు ఎలా ఉన్నాయి?

వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేయడం తన అదృష్టం అని ప్రజాసేవలో నిరంతరం అంకితమై గ్రామాలలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించి ముందుగు సాగుతున్నానని ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని, రెండవ సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయా?

నియోజకవర్గంలో అన్ని మండలాల్లో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి అందించారు. సచివాయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా పథకాలు ప్రతి గడపకు చేరాయి. అలాగే గ్రామాలలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేశాం. సంక్షేమ పథకాలు అందుకున్న వారే తమ పార్టీ స్టార్ క్యాంపెయినర్లు.

జగన్ నినాదంతో హోరెత్తిన 'కోడూరు'



ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ప్రచారం చివరి రోజున నియోజకవర్గ కేంద్రం వైఎస్సార్‌సీపీ జెండాలతో నిండింది. శనివారం ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డు నుంచి లక్ష్మి ప్యారడైజ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అశేషంగా పాల్గొనడంతో ర్యాలీ కాస్త విజయోత్సవ ర్యాలీని తలపించింది. దారిపొడవునా జగన్ నినాదాలతో పట్టణం అంతా మార్మోగింది. సుమారు 3 గంటల నుంచి జరిగిన యాత్ర రాత్రి ఏడు గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వాటి వల్ల పేద కుటుంబాలలో జరిగిన అభివృద్ధి సంక్షేమం వచ్చిన ప్రతి కార్యకర్త ప్రజల మొకాలలో కనపడుతున్నాయన్నారు. జరిగే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిచి రైల్వేకోడూరు అసెంబ్లీ సీటును వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు ముద్దా బాబుల్‌రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, పంజం సందీప్‌రెడ్డి, సుధాకర్‌రాజు, సీహెచ్ రమేష్, మందల నాగేంద్ర, వైఎస్ అన్వర్‌బాషా, అంబటి మురళీ, జనార్దన్‌రాజు, బండారు మల్లి, క్రిష్టారెడ్డి, హరిక్రిష్టారెడ్డి, శ్రీరామ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ యువత

రాజంపేట రూరల్ : దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు ఊపిరి పోస్తూ రాష్ట్రంలో సుభిక్ష పాలన అందిస్తూ, ముస్లింల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మేము అండగా నిలుస్తామంటూ ఈడిగపాళెం యువత ముందుకొచ్చింది. పట్టణంలోని ఆకేపాటి భవన్ (వైఎస్సార్సీపీ కార్యాలయం)కు ఈడిగపాళెంలోని టీడీపీకి చెందిన ముస్లిం యువ నాయకులు మస్తాన్, పఠాన్, ఖాజాముద్దీన్, మన్యం కరిముల్లాల ఆధ్వర్యంలో శుక్రవారం విచ్చేసిన యువకులకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి సోదరుడు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జావీద్, మస్తాన్, ఇబ్రహిం, షఫీ, షేక్ మస్తాన్ తదితరులు ఉన్నారు.



ఒంటిమిట్ట: వైఎస్సార్‌సీపీలో చేరిన మైనార్టీ కుటుంబాలు

ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో..

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని దిగువవీధికి చెందిన 30 మైనార్టీ తెలుగుదేశం కుటుంబాల వారికి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు సన్నద్ధం

రాజంపేట : సోమవారం జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం ఏయూలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ టి.మోహనరావు పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఈవీఎంలు, ఎన్నికల సిబ్బందిని వారివారి పోలింగ్ కేంద్రాలకు చేరవేసేందుకు బస్సులను సిద్ధం చేశారు. అలాగే పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.



సామగ్రి తరలింపునకు సిద్ధంగా ఉన్న బస్సులు

జగనన్న గెలుపు కోసం.. రెండు సార్లు ఫ్యాన్ బటన్ నొక్కండి

ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఆకేపాటి

రాజంపేట రూరల్ : మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయండంటూ జెడ్పీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని ఏకిరిపల్లి, బగ్గిడిపల్లి, చింతలకోన, నూతిపల్లి, పులపుత్తూరు గ్రామాలలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళీరెడ్డితోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వెంటరాగా ఆకేపాటి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన ఆకేపాటికి ఆయా గ్రామాలలోని నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చుతూ, పూలు చల్లుతూ, హారతులిస్తూ, గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లిన మురళీరెడ్డి రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఒక ఓటు, అసెంబ్లీ అభ్యర్థి అయిన తనకు రెండవ ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం సీఎం జగనన్న 130 పర్యాయాలు బటన్ నొక్కారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలు కోసం సోమవారం జరిగే ఎన్నికలలో మీరు 2 బటన్‌లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని పిలుపునిచ్చారు. మన గ్రామాలను అభివృద్ధికి మనం నడుముకడదామని పిలుపునిచ్చారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వి.అమర, బి.సుబ్బారెడ్డి, బి.జగన్‌రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నాగరాజు, మహేష్‌రాజు, బాలకృష్ణ, రాజు, వెంకటేష్, కృష్ణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓటేయండి

సిద్దవటం : ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ బూతుల వద్ద ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల స్పెషల్ డీఎస్పీ రమాకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు 48 గంటలకు ముందు 34 యాక్టు, 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. బూతుల వద్ద గాని, గ్రామాల్లో గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా ఉపేక్షించేదిలేదన్నారు. ఎలాంటి కక్షపూరిత రాజకీయాలు లేకుండా ఉండాలని సూచించారు.

సువర్ణపాలనకు ఫ్యాన్‌కు ఓటేద్దాం



ప్రచారంలో కొల్లం, ముద్దా కుటుంబ సభ్యులు

పుల్లంపేట : పేదల సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మరోసారి జగనన్నను సీఎంను చేసుకుందామని రైల్వేకోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, కొల్లం మాళవికరెడ్డిలు అన్నారు. శనివారం వత్తలూరు గ్రామ పంచాయతీలోని మల్లెంవారిపల్లె, ఈడిగపల్లె, తిమ్మాయిగారిపల్లె, అగ్రహారం, దేవసముద్రం, వడ్డిపల్లి గ్రామాలలో కొల్లం కుటుంబం, ముద్దా కుటుంబాలు కలసి భారీ జనసందోహం మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ ప్రజలు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఎన్నికల కరపత్రాలు అందజేశారు. అమూల్యమైన రెండు ఓట్లు అసెంబ్లీ అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులకు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరినాథరెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పీటీసీ గీతా రామనాథం, పార్టీ ప్రచార కార్యదర్శి తురక శ్రీనివాసులురెడ్డి, సుధీర్ రెడ్డిలు పాల్గొన్నారు.

అవినీతి లేకుండా సుపరిపాలన చేశాం

సిద్దవటం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి ఆస్కారం లేని సుపరిపాలనను అందించారని ఉప్పరపల్లె సర్పంచ్ మేరువ బాలాజీ తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లె, సాయినగర్ గ్రామాల్లో శనివారం ఆయన వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నమూనా బ్యాలెట్ పత్రాలను చూపించి రాజంపేట వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి, ఎంపీ అభ్యర్థి పి.వి. మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు ఎలా వేయాలో అవగాహన కల్పించారు.

సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం

రాష్ట్ర సంక్షేమ సారథి అభివృద్ధి ప్రదాత అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని ఎంపీటీసీ సభ్యుడు జి.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శోభన్‌రెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలంలోని బొగ్గిడివారిపల్లె, వడ్డివారిపల్లె గ్రామాల్లో శనివారం డమ్మీ ఈవీఎం ద్వారా ఓటు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

వైఎస్ జగన్‌తోనే బంగారు భవిష్యత్తు

నందలూరు(రాజంపేట) : పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని వైస్ ఎంపీపీ అనుదీప్ జయహింస, పల్లె మాధవి, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే అన్ని వర్గాల వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా ఆకేపాటిలను గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఇంటింటి ప్రచారం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గల్ఫ్ దేశం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు మండలానికి భారీగా తరలివచ్చారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డితో కలసి పార్టీ గెలుపు కోసం ముమ్మరంగా నియోజకవర్గమంతా ప్రచారం చేసినట్లు వారు తెలిపారు. కువైట్ వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాలిరెడ్డి, గల్ఫ్ కో-కన్వీనర్ గోవిందు నాగరాజులతోపాటు నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటును అభ్యర్థించారు.

చివరి రోజు ముమ్మర ప్రచారం

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షేమ పరిపాలన జరుగుతోందని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వి.సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొర్లకుంట, చలంపాలెం గ్రామాల్లో సాయికిషోర్ రెడ్డి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు పూజలు

సిద్దవటం : భాకరాపేటలో సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించాలని శనివారం చండీ హోమం పూజలను నిర్వహించామని వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకురాలు ఏకుల రాజేశ్వరిరెడ్డి తెలిపారు. వేదపండితులు మధుసూదన్‌శర్మ వేద మంత్రాలతో రాజశ్యామలదేవి ఫల పూజ, మహన్యాస పూర్వాక రుద్రాభిషేకం, సకలకార్య సిద్ధికి, రాజసం కోసం పూజలు నిర్వహించామని ఆయన అన్నారు. వేద పండితుడు 10 మంది ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు సెలవివ్వాలి

రాజంపేట టౌన్ : ఈ నెల 13న వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఆయా సంస్థల యాజమాన్యాలు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని రాజంపేట సహాయక కార్మిక కమిషనర్ పి.పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు కార్మికశాఖ కమిషనర్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సెలవివ్వని యాజమాన్యాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం

రాజంపేట : ఈనెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లపై రాజంపేట ఆర్‌ఓ టీ.మోహనరావు 'సాక్షి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

■ ఎంత మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు.

4వేల మంది సిబ్బందిని ఎన్నికలకు వినియోగిస్తున్నాం. ఇందుకోసం డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో కౌంటర్లను ఏర్పాటు చేశాం.

■ ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను ఏ విధంగా నిర్వహిస్తున్నారు.

ఏయూ(అన్నమాచార్య యూనవర్సిటీ)లో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశాము. అక్కడ బీఈడీ కాలేజీలో ఈవీఎంల స్ట్రాంగ్‌రూం ఉంది. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎంలను బయటికి తీసుకువస్తాం.

■ పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది నియామకం, ఎన్నికల అధికారుల వివరాలేంటి?

పీవోలు 321, ఏపీలో 321, ఓపీవో 1336, మైక్రో అబ్జర్వర్ 135లు నియమించాం. అలాగే 206 వెబ్ కాస్టింగ్, వీడియోగ్రాఫర్స్‌ను ఏర్పాటు చేశాం. వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు, ఫైర్ సిబ్బంది సేవలను వినియోగించుకుంటాము.

■ పోలింగ్ సామగ్రి తరలింపు ఎలా చేయనున్నారు.

41 రూట్స్‌ను ఉన్నాయి. ఈవీఎంల తరలింపునకు 84 బస్సులను అందుబాటులో ఉంచాం. 212 లోకేషన్స్ ఉన్నాయి.

■ ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు వివరాలు..

రాజంపేట నియోజకవర్గంలో 2,41,200 మంది ఓటర్లు ఉన్నారు. 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

■ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని? అక్కడ చేపడుతున్న చర్యలు ఏంటి?

76 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాం. అక్కడ వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రాఫర్స్‌ను ఏర్పాటు చేశాం. వీసీ 206, వీజీ 111లను అందుబాటులో ఉంచాము. వీరికి తోడుగా మైక్రో అబ్జర్వర్లు 135 మంది ఉంటారు. అలాగే ప్రత్యేకంగా రాజంపేట సబ్‌కలెక్టరేట్‌కు కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. ఫిర్యాదులు 08565 240079 నంబరుకు తెలియజేయవచ్చు.

■ ఎన్నికల నిబంధనలు అమలు తీరుపై

ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద వంద మీటర్ల మార్కింగ్ ఇచ్చామన్నారు. సిబ్బందికి పోలింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చాం. పోలింగ్ సరళని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తాం. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశాం.

క్లుప్తంగా

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన



సంబేపల్లె పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

సంబేపల్లె : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను శనివారం మండల ఎన్నికల అధికారి నిర్మలకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేస్తున్న వసతులపై ఆరా తీసి, కేంద్రాల సమీపంలో ఏర్పాటు చేసిన కెమెరాలను పరిశీలించారు.

రేపు ఎన్నికలు.. సర్వం సిద్ధం



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఆర్వో ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

వాల్మీకిపురం : సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నిలకు సర్వం సిద్ధం చేశామని పీలేరు ఆర్వో ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. శనివారం పట్టణంలోని పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించి, సౌకర్యాలపై ఆరా తీసి మాట్లాడారు. అన్ని పోలింగ్ బూత్‌ల్లో సీసీ కెమెరాలు, టేబుల్స్, వీల్‌చైర్, తాగునీరు, బాత్‌రూమ్ సౌకర్యం, క్యూలైన్‌లు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని రకాల చర్యలను పకడ్బందీగా పూర్తి చేసి, ఎన్నికలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాతిజున్ కుబ్రా, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, డీటీ ఫిరోజ్‌ఖాన్, ఈవో రెడ్డిప్రసాద్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పీలేరురూరల్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పలు పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్వో ఫర్మాన్‌అహ్మద్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఓటర్లు ప్రశాంతంగా ఓటు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ రామచంద్రారావు, తహసీల్దార్ మహబూబ్‌బాషా, సీఐ మోహన్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం : త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. వైఎస్సార్ సీపీ అంటే సంక్షేమం అని ప్రజలు గుర్తించారన్నారు. కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, హర్షవర్ధన్, కృష్ణయ్య, అనుషా, సాలమ్మ, అనంతలక్ష్మి, జయమ్మ, రుషిత, చింటూ, సౌజన్య, భాను, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆకుపూజ




ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

చిన్నమండెం : మండల పరిధిలోని పలు ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం కావడంతో స్వామి వారి మూలవిరాట్‌మూర్తిని పలు రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వామి వారికి ఆకుపూజలు, సింధూర పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈవీఎంల పంపిణీకి సర్వం సిద్ధం

కురబలకోట: నియోజక వర్గంలో పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎన్నికల అధికారి ఎస్. రాఘవేంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఉదయం నుంచి ఈవీఎంలతో పాటు ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ఇందుకు 36 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

అభివృద్ధి చూడండి..
ఓటును సద్వినియోగం చేసుకోండి



పీలేరు నియోజకవర్గం అభివృద్ధిని చూసి ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు.. మృదుస్వభావి.. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా బరిలో ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూ.. – పీలేరు

సాక్షి ఇంటర్వ్యూ

? : రాజకీయ ప్రవేశం ఎప్పుడు చేశారు

■ 1987లో రాజకీయాల్లోకి రావడం జరిగింది.

? : రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తి ఎవరు

■ దివంగత నేత ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయ ప్రవేశం చేశాను.

? : ఎన్నికల ప్రచారం పూర్తి అయింది, ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది

■ అన్ని వర్గాల నుంచి బ్రహ్మాండమైన స్పందన ఉంది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధితో ఆర్థికంగా లబ్ధి పొందామని చెబుతున్నారు.

? : సంక్షేమ పథకాల ప్రభావం ఎంత వరకు ఉంటుంది

■ సంక్షేమ పథకాలే మమ్ములను గెలిపిస్తాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ వందశాతం అమలు చేయడం తోపాటు కొత్త పథకాలు తీసుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో జమచేయడం జరిగింది. సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీ గెలుపునకు ఉపయోగపడుతాయి.

? : మరోసారి విజయం సాధిస్తే పీలేరు అభివృద్ధికి ఏమి చేస్తారు

■ ప్రధానంగా కేవీపల్లె మండలంలోని అడవిపల్లె రిజర్వాయర్ పూర్తి చేయడానికి కృషి చేస్తాం. తద్వారా చెరువులకు అనుసంధానం చేసి సాగునీరు అందించడానికి కృషి చేస్తాం. అలాగే పీలేరుకు శాశ్విత ప్రాతిపదికన తాగునీరు కల్పిస్తాం. రెండు సంవత్సరాల్లో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తాం.

? : ఈ ఎన్నికల కూటమి పార్టీల మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాల ప్రభావం ఎలా ఉంటుంది

■ సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో డూఫర్ ఫెయిల్ అవుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారు. గతంలో ప్రజలకు ఆయన ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చిన పాపాన పోలేదు. ప్రజలు ఆయన్ను నమ్మే స్థితిలో లేరు.

? : కూటమి నాయకుల కుల రాజకీయాలపై మీ అభిప్రాయం

■ కులాల మధ్య చిచ్చు పెట్టడం టీడీపీ ఆనవాయితీ. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు చేస్తున్న కుల రాజకీయాలతో వారే ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతారు.

? : ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి

■ పీలేరులో వంద శాతం వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండబోతుంది. అన్ని వర్గాల ప్రజల మద్దతు బాగా ఉంది. గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో విజయం సాధించబోతున్నాము.

? : నల్లారి సోదరులు పొరుగు రాష్ట్రంలో నివాసం ఉంటూ రాజకీయాలు చేయడం ఏ విధంగా చూస్తారు

■ గెలిచినా, ఓడినా నేను ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. అదే మాట నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి గుండెలమీద చేయి వేసుకుని చెప్పగలరా ? ఎన్నికల అయిపోగానే హైదరాబాద్‌కు వెళ్లి పోతారు. గత పదేళ్లుగా నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని నల్లారి సోదరులు కేవలం ఎన్నికల సమయంలో ఇక్కడికొచ్చి హడావిడి చేయడం షరా మామూలే.

? : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సహకారం, తోడ్పాటు మీకు ఎలా ఉంది

■ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి సహకారం మరువలేనిది. వారి సహకారంతోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

పోలింగ్‌లో ఏజెంట్ల పాత్ర కీలకం



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి : ఎన్నికల పోలింగ్ రోజున ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కలికిరి గ్రామ పంచాయతీ పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక అజయ్ కళ్యాణమండపంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ రోజున ఎంపిక చేసిన ఏజెంట్లు ఉదయం 5 గంటలకే పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకోవాలన్నారు. ఇందులో ఏలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని, ఐదేళ్ళు కష్టపడటం ఒక ఎత్తైతే పోలింగ్ రోజున అప్రమత్తంగా ఉండటం మరో ఎత్తన్నారు. నాయకులు ఏజెంట్ల ఎంపికలో కూడా జాగ్రత్తలు పాటించాలని, సమర్థవంతమైన కార్యకర్తలనే ఏజెంట్లగా నియమించాలని సూచించారు. ఉదయం మాక్ పోలింగ్ దగ్గర నుంచి సాయంత్రం ఎన్నికల పోలింగ్ ముగిసి బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసేంత వరకు ఏజెంట్లు అప్రమత్తంగా అక్కడే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పోలైన ఓట్ల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కలికిరి పరిధిలోని 19 పోలింగ్ బూత్‌లకు సంబంధించి బూత్‌ల వారిగా నాయకులు, కార్యకర్తలతో సమీక్షించి, సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, నాయకులు ఎస్టీడీ హరి, హజ్ కమిటీ మాజీ సభ్యుడు మాసూమ్ రఫీ, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, ఎంపీటీసీ బోగేష్, యూత్ కార్యదర్శి అజయ్, కేఎంఆర్ బాషా, ఖాదర్‌బాషా, షాహీర్, ఖాదర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి బాధ్యతగా పని చేస్తా



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం : నియోజకవర్గ అభివృద్ధికి ఐదేళ్ల పాటు బాధ్యతగా పని చేశానని, మరో ఐదేళ్లపాటు తమకు అవకాశం ఇస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి మరింత బాధ్యతగా పని చేస్తానని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉన్నానని, కరోనాలో సైతం కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలను అందజేయడం జరిగిందన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని పని చేయడం వల్లే ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజలంతా గడపదాటకుండా అన్ని పథకాలు అందుకుంటున్నామని అంటున్నారన్నారు. కులమతాలు, పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా జగన్ వస్తేనే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పింఛన్‌దారులకు మళ్లీ పాత సమస్యలు వస్తాయని, ఎండల్లో పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు. పేదలకు అభివృద్ధి, సంక్షేమం పూర్తిస్థాయిలో అందాలంటే సీఎం జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. ప్రజలంతా ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చింతల ఆనందరెడ్డి, చింతల శివానందరెడ్డి, అబ్దుల్ కలీమ్, నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, కేశవరెడ్డి, కువైట్ శంకరాచారి, మహబూబ్‌బాషా, మధనమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

– రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి

పీలేరు : ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో పట్టణంలోని ఆర్యవైశ్యులతో ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆర్యవైశ్యులకు భక్తిభావం ఎక్కువని, వారు ఎవరిపైనా ఆధారపడకుండా సొంత వ్యాపారాలతో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. తన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు తమకు ఆర్యవైశ్యులు ముందు నుంచి తమవంతు సహకారమందిస్తున్నారని అభినందించారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆర్యవైశ్యుల సహకారం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించడానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మువ్వల నరసింహులు శెట్టి, కూనా సత్యం, బలసా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెజారిటీలో రికార్డు బద్దలు కొట్టాలి

బి.కొత్తకోట: ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ మెజార్టీలో రికార్డు బద్దలు కొట్టాలని ఆ పార్టీ తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం బి.కొత్తకోటలో ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి దిగువ బస్టాండ్, మెయిన్ రోడ్, జ్యోతి చౌక్ మీదుగా బీసీ కాలనీ వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్, మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఏవి.గౌరీశంకర్ రెడ్డి, మాజీ చైర్మన్ గట్టు సురేష్ రెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ఐటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాలిక్, వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ, జేసిఎస్ కన్వీనర్ రెడ్డి హరి, షేక్ జాబీర్, బలరాంరెడ్డి, అయూబ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుందాం

ములకలచెరువు: ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామని వేపూరికోట సర్పంచు సునీత పిలుపునిచ్చారు. శనివారం వేపూరికోట పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుపై తమ రెండు ఓట్లను రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

రాయచోటి టౌన్ : రాయచోటి రూరల్ పరిధి గొర్లమొదివీడు గ్రామంలోని అరవవాండ్లపల్లెకు చెందిన టీడీపీ కార్యకర్తలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం గొర్లమొదివీడు సింగిల్ విండో ప్రసిడెంట్ బసిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో రవికుమార్ రెడ్డి, గంగిరెడ్డి, ఎస్.సుబ్బారెడ్డి, ఏ.వాసుదేవరెడ్డి, యు.ఓబుల్‌రెడ్డి, చింతం రాజారెడ్డి, తాతిరెడ్డి కృష్ణారెడ్డి, కె. చెన్నకృష్ణారెడ్డి, ఏ.దస్తగిరిరెడ్డి, రవీంద్రారెడ్డి, మస్తాన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రమేష్‌రెడ్డి, కార్యకర్తలు చేరిన వారిలో ఉన్నారు.

సంక్షేమానికి ఓటువేసి జగనన్నను మరోసారి గెలిపిద్దాం



సంబేపల్లె : దేవపట్ల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, తదితరులు



వాల్మీకిపురం : కరపత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు

సంబేపల్లె : సంక్షేమం, అభివృద్ధే ఎజెండాగా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ కోరారు. శనివారం మండల పరిధిలోని దేవపట్ల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆమె ఇంటింట ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

జగనన్న పాలనలో జరిగిన మేలును ప్రజలకు వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి, వేయించి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జగనన్నకే సాధ్యమని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలన్నారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని మండలంలోని తాటిగుంటపల్లి సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు తెలిపారు. శనివారం తాటిగుంటపల్లి పంచాయతీ కొత్తపల్లి, జోగినాయునిపల్లి, గజ్జెలవాండ్లపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటికి పర్యటించి కరపత్రాలను పంపిణీ చేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో పారదర్శకంగా అర్హులందరికీ పథకాలు అందుతున్నాయన్నారు. ఆ సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లల భవిష్యత్తును మార్చేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. పేద పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించే సరికొత్త విప్లవాన్ని తెచ్చారన్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ, ఆరోగ్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచారన్నారు. ఇలాంటి మంచి చేసిన ప్రభుత్వాన్ని మరో సారి ఆశీర్వదించాలని కోరారు. వెంకటరెడ్డి, రెడ్డికేశవ, చందు, శంకర, అయ్యప్ప, మోహన్, కలీమ్‌బాషా, నయీమ్‌బాషా, బాలాజీ పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీకే వాల్మీకుల మద్దతు



మాట్లాడుతున్న పూల హరి

మదనపల్లె సిటీ: వాల్మీకులు (బోయ)లకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏపీ వాల్మీకి యువత రాష్ట్ర అధ్యక్షుడు పూల హరి తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులను ఎస్టీ వర్గీకరణ కోసం త్రి సభ్య కమిటీ వేశారన్నారు. ఈసారి సీఎం అయిన వెంటనే వాల్మీకులను ఎస్టీలుగా చేస్తారనే నమ్మకం ఉందన్నారు. వాల్మీకులు సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి, మదనపల్లె ఎమ్మెల్యేకు ఎస్.నిస్సార్‌అహ్మద్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో వాల్మీకి యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం, నాయకులు జయచంద్ర, పాదల ప్రదీప్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం హోమపూజలు



పూజలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి

సిద్దవటం : మండలంలోని భాకరాపేటలో ఎంపీ అభ్యర్థి పి.వి. మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలని శనివారం భక్తి శ్రద్ధలతో చండీ హోమం పూజలను నిర్వహించామని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వేదపండితులు మధుసూదన్‌శర్మ వేద మంత్రాలతో గణపతి పూజ, పుణ్యహావాచనం, రాజశ్యామలదేవి ఫల పూజ, మహాన్యాస పూర్వాక రుద్రాభిషేకం, సకలకార్య సిద్ధికి, రాజసం కోసం పూజలు నిర్వహించామని ఆయన అన్నారు. వేద పండితుడు 10 మంది ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న సీఐ జీవన్ గంగనాథ్‌బాబు



చిన్నమండెంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టార్ ఆఫీసర్ గురుప్రసాద్, ఎస్ఐ రమేష్‌బాబు

లక్కిరెడ్డిపల్లి : పోలింగ్ బూత్‌ల వద్ద ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగనాథ్‌బాబు ప్రజలను కోరారు. శనివారం మండలంలోని స్థానిక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో ఏఎస్ఐ విష్ణువర్ధన్‌తో కలిసి ఇరు పార్టీల నేతలతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ఉండటం చేయకూడదన్నారు. ఓటు వినియోగించుకుని పోలింగ్ కేంద్రం వద్దనుంచి ఇంటికి వెళ్ళిపోవాలని సూచించారు. చిన్నపాటి గొడవలు జరిగినా కేసులు నమోదు చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సక్రమంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగనాథ్‌బాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వెంకటప్రసాద్‌తో కలిసి ఆయన వివిధ రాజకీయపార్టీల నాయకులు, వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ జరిగే కేంద్రాల్లో గుంపులుగా ఉండకూడదన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

రామాపురంలో..

రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో 32 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని సీఐ జీవన్ గంగనాథ్‌బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, కూటమి వైఎస్సార్‌సీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివిధ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు ఘర్షణలకు దిగితే వారిని బయటికి పంపడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్లు ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువెళ్లకూడదన్నారు. సమావేశంలో మండల ఎస్ఐ వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ శర్మ, పోలీస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సెక్టార్ ఆఫీసర్ గురుప్రసాద్ ఎస్ఐ రమేష్ బాబుతో కలిసి శనివారం పరిశీలించి మౌలిక వసతులపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్ర సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించే విధంగా చూడాలన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.